# పస్తాలలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు

**కాకతీయుల కాలం నాటి ఆలయం**

**చుట్టు పట్ల గ్రామాల భక్తులు హాజరు**


**ఆలయం చుట్టూ బండ్లు ట్రాక్టర్లతో భక్తుల ప్రదక్షిణలు**



వేదమంత్రాలతో సీతారాముల కల్యాణం



గుడి చుట్టూ ప్రదక్షిణలతో భక్తజనం



నాగారం నమస్తే హైదరాబాద్ (ఏప్రిల్ 6 )
మండల పరిధిలోని పస్తాల గ్రామంలో సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. చుట్టూ నాలుగు ఊర్ల ప్రజలు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. బండ్లు ట్రాక్టర్లు ఆటోలు కార్లతో గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం మొదలుకొని రాత్రి వరకు ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా గుడి దగ్గర ఏర్పాటు చేసిన జాతరలో భక్తులు పిల్లలు పెద్దలు సందడి చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.పదునాలుగు సంవత్సరములు అరణ్యవాసము, రావణ సంహారము తరువాత శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగినదని ప్రజల విశ్వాసము. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగింది. ఈ సందర్భంగా ఆలయ మేనేజింగ్ ట్రస్ట్ చైర్మన్ బాతరాజు అంజయ్య మాట్లాడుతూ మా తండ్రిగారైన బాతురాజు కాశయ్య ఆధ్వర్యంలో గుడి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని మా తండ్రి తదనంతరం ఇప్పుడు నేను బాధ్యతలు తీసుకొని ఆలయం యొక్క నిర్వహణ బాధ్యతలు చేపడుతున్నానని అన్నారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో అఖండ జ్యోతిని వెలిగిస్తూ భక్తమండలితో ఊరేగింపుగా ఒక నెల రోజులు ఊరంతా కలియ తిరుగుతూ హారతి లిస్తూ ఆలయానికి చేరుకొని చివరి రోజు సీతారాములవారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఆలయంలో ఉన్న ఆంజనేయ స్వామి మూల విగ్రహం కాకతీయుల కాలం నాటిదని పేర్కొన్నారు.యాభై మందితో భజన బృందం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎండోమెంట్ తరఫున గత సంవత్సరం ముప్పై ఐదు లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని,ఈ సంవత్సరం కూడా యాభై లక్షల రూపాయలు ఆలయ అభివృద్ధికి సాంక్షన్ చేయడం జరిగిందని అందుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎమ్మెల్యే మందుల సామెల్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజకీయ నాయకులు చుట్టుపట్టు గ్రామాల ప్రజలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం మండలంలో ఘనంగా శ్రీరామనవమి మహోత్సవాలు





నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 6 )
మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగారం మండల కేంద్రంలో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవంలో మాజీ జెడ్పిటిసి కడియం ఇందిరా పరమేశ్వర్ పాల్గొని తుంగతుర్తి నియోజకవర్గ వర్గ ప్రజలకు నాగారం మండల ప్రజలకు శ్రీ సీతారాముల వారి ఆశీస్సులు ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా లక్ష్మాపురం,పసునూరు పస్తాల వర్ధమానుకోట,మామిడిపల్లి, శాంతినగర్ గ్రామాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాగారం మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య,నాగారం మాజీ సర్పంచ్ కన్నెబోయిన వెంకట బిక్షం పశుపతి సత్యనారాయణ గద్దల సైదులు చిప్పలపల్లి అంజయ్య ఆకారం శ్రీను కడియం శ్యామ్, పొదిల వెంకన్న కమటం శ్రీను పంది శీను మామిడి నగేష్ మామిడి సీను పొదిల నరేష్ రామరత్నం దేశగాని నరసయ్య, పందిరి మల్లయ్య అంజయ్య గెండేల రాములు, ఆయా గ్రామాల నాయకులు, భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ పై వెళ్తున్న వ్యక్తిని ఢీ కొట్టిన కారు

**ఎగిరి కిందపడడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి**

**అతివేగం,డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న వర్దన్నపేట పోలీసులు**

నమస్తే హైదరాబాద్ : :సైకిల్ పై వెళ్తున్న వ్యక్తిని అతివేగంగా వెనక నుండి కారు ఢీ కొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఇల్లంద గ్రామంలో చోటుచేసుకుంది.వర్దన్నపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం 8 గంటలకు మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన మృతుడైన సాతుపల్లి ఎల్లయ్య (52) పాత ఇనుప సామాను కొనుగోలు చేయుటకు బయలుదేరి సామాను కొనుగోలు చేసి ఆ సామాన్లు ప్రతిరోజు లాగే ఆదివారం కూడా మధ్యాహ్నం 1:20 నిమిషాలకు వర్ధనపేట షాపులో విక్రయించి తిరిగి వర్దన్నపేట నుండి ఇల్లందుకు సైకిల్ పై వెళ్తున్నాడు. ఇల్లంద గ్రామంలోని తాండ్ర కొమురయ్య ఇంటి వద్దకు చేరుకోగానే సుమారు 1:30 నిమిషాలకు వర్ధన్నపేట వైపు నుండి వరంగల్ కు వెళ్తున్న మారుతి షిఫ్ట్ డిజైర్ టిఎస్ 03 ఈసీ 9669 నెంబర్ గల కారు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి మృతుడి సైకిల్ ను వెనక నుండి ఢీకొట్టగా సైకిల్ పై నుండి ఎగిరి కింద పడగా మృతుని సైకిల్ కారు బంపర్ లో ఇరకడంతో సుమారు 500 మీటర్లు వరకు వెళ్ళింది.ఎగిరి క్రిందపడిన మృతుని తలకు,ఇతర శరీర భాగాలకు బలమైన గాయాల వలన అక్కడికక్కడే మృతి చెందాడు.ఆ ప్రక్కనే ఉన్న ఇల్లంద గ్రామస్తులు ప్రమాదాన్ని చూసిన మల్లెపాక రాజు,తాండ్ర రాజేందర్ అను ఈ ఇద్దరు కారును వెంబడించగా రంగశాయిపేట హంస బేకరీ నందు కారును నిలిపి డ్రైవర్ పారిపోయాడు అని తెలిసింది.మృతుని కుమారుడైన సాతుపల్లి దినేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# అత్యంత వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

- **కన్నుల పండువగా జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవం**
- **సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణ వేడుకలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి**



నమస్తే హైదరాబాద్ : :శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వర్దన్నపేట పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకలలో వర్దన్నపేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించి వేద మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకను తిలకించారు.అనంతరం సీతా సమేతుడైన శ్రీ రామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.సీతారాముల కళ్యాణాన్ని విక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.దీంతో పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్,తహసీల్దార్ విజయ్ సాగర్,ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# కొండేటి శ్రీధర్ కు జరిగిన చేదు అనుభవాన్ని ఖండిస్తున్నా



నమస్తే హైదరాబాద్ : :వర్దన్నపేట పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ కు జరిగిన చేదు అనుభవాన్ని ఖండిస్తున్నట్లు వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.ఆలయానికి వచ్చిన మాజీ ప్రజాప్రతినిధిని గౌరవించుకోవాల్సిన అవసరం స్థానికులకు ఎంతైనా ఉందని,రేపు తానైనా కావచ్చు ఒక ప్రజాప్రతినిధుల చట్టసభలో పనిచేసి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడి తిరిగి జనజీవనంలో ఉన్నంత మాత్రాన కనీస గౌరవం లేకుండా వ్యవహరించడం సరికాదన్నారు.దీనిపై పూర్తి సమాచారాన్ని తెలుసుకొని తగిన న్యాయం చేస్తామని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటానన్నారు.వర్దన్నపేట నియోజకవర్గం కేంద్రంలో ఇటువంటి ఘటన జరగడం దళితుల పట్ల ఇలాంటి వివక్ష చూపడం సరికాదని స్పష్టం చేస్తున్నానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అందరికీ సమాన న్యాయం చేకూరుస్తూ కుల మతాలకు అతీతంగా పనిచేస్తుంది,అధికారులు ప్రజాప్రతినిధులు హుందాగా నడుచుకోవాలని సూచించారు.

